UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002
ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

Shaik Sabjee 9440016343 | P. Babu Reddy 9490300650

ప్రచురణార్థం తేది: 02.01.2020

# మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై జనవరి 10న యుటియఫ్ ధర్నా

రాష్ట్రంలోని మున్సిపల్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను వారం రోజులలోపు పరిష్కారం చేయని పక్షంలో **జనవరి 10వ తేదీన గుంటూరులోని డిఎంఏ కార్యాలయం ఎదుట ప్రత్యక్ష ఆందోళన చేపట్టనున్నట్లు** తెలియపరుస్తూ నోటీసును ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు డిఎంఏ కార్యాలయమునందు అందజేసినట్లు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

**పరిష్కరించవలసిన సమస్యలు :**

1. మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి.
2. మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో ఉన్న సెకండరీ గ్రేడ్ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలి.
3. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులంతా గెజిటెడ్ అధికారులు. వారికి డ్రాయింగ్ పవర్ కల్పించాలి.
4. విద్యాశాఖలో వలెనే ప్రతినెలా ప్రమోషన్స్ ఇచ్చేలా తగు ఉత్తర్వులు ఇవ్వాలి.
5. సర్వీస్ రూల్స్‌లోని అసంబద్ధాలను సవరించి తగిన ఉత్తర్వులు ఇవ్వాలి.
6. సిపిఎస్‌లో వున్న అరియర్స్‌ను డ్రాచేసి ఉపాధ్యాయులకు చెల్లించాలి.
7. 80మంది విద్యార్థులు పైగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులు మంజూరు చేయాలి.
8. పండిట్ అప్‌గ్రేడేషన్‌లో ఎస్‌జిటిలకు అవకాశం కల్పించాలి.
9. నూతనంగా అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలల్లో, యుపి పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులను మరియు అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించాలి.
10. మున్సిపల్ పాఠశాలల్లో టీచర్ల కొరత తీవ్రంగా ఉంది. బోధనేతర డ్యూటీలు అన్ని రద్దుచేసి ఉపాధ్యాయులను పాఠశాలల్లోనే ఉంచాలి.
11. ప్రతి మున్సిపాలిటీకి ఎంఇఓ, కార్పొరేషన్‌కి డిప్యూటీ డిఇఓ పోస్టులను మంజూరుచేసి సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలి. ఇప్పటికే ఉన్న డిప్యూటీ డిఇఓ పోస్టులను మున్సిపల్ ఉపాధ్యాయులనుండి సీనియార్టీ ప్రకారం భర్తీ చేయాలి.
12. మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో మున్సిపల్ జూనియర్ కాలేజీలను ప్రారంభించాలి.
13. మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్‌టి అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులకు అన్‌ట్రైన్డ్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
14. జిఓ 28 ప్రకారం స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.
15. ఉన్నత పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బంది లేనందున వారు చేయాల్సిన పని ఉపాధ్యాయులపై పడుతోంది. అందువల్ల బోధనకు ఆటంకం కలుగుతోంది. ప్రతి ఉన్నత పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని కోరుతున్నాము.
16. పట్టణాల్లోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. పెరిగిన విద్యార్థులకు తగినన్ని తరగతి గదులు లేవు. కావున అవసరమైన మున్సిపల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకి తగినన్ని తరగతి గదులు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.
17. తాత్కాలిక స్కూల్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ పోస్టులను ఆర్‌ఓసి నం. ఎంఏయు02-21030/20/2019-ఎఫ్‌సి, తేది.14.11.2019 ఉత్తర్వులలోని నిబంధనల ప్రకారం నియమించాలి. నిబంధనలకు విరుద్ధంగా నియమించినవారిని తొలగించాలి.
18. గత సంవత్సరం ఇచ్చిన ప్రమోషన్లపై వచ్చిన అప్పీల్స్‌ను వెంటనే పరిష్కరించాలి.
19. నరసాపురం మున్సిపల్ కమీషనర్ మరియు సూపర్‌వైజర్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి